# సంవాదము వివాదము సల్లాపము జల్పము

వాగుడుకాయలాగా వాగగానే సరిగాదు అందంగా మాట్లాడటం చేతకావాలి ఆహ్లాదకరలగా మాట్లాడుట అనే ప్రక్రియని యజ్ఞము అంటారు ఆదిశంకరులమీద ఒక కట్టుకథ వున్నది. మండనమిశ్రుడు అనే వైష్ణవమత గురువు వుండేవాడు వైష్ణవం ద్వైతం చెపుతుంది. దేవుడూ వేరూ జీవుడు వేరూ నేరుగ్గా దేవుని చేరలేము పూజాది ద్వారాగానీ, గురువుద్వారా గానే చేరగలము కర్మకండలు ముఖ్యం ఆచరించాలి అని ఆయనవాదన శంకరభగవత్పాదులు అద్వైత స్థాపనచేస్తూ, దేశాటన చేస్తూ ఒక్కొక్క మతాధిపతినే వాగ్వివాదంలోకి దింపి వోడిస్తున్నాడు. ఆయన ఆరుమతాలూ పఠించాడు శైవము, వైష్ణవమూ, గాణాపత్యము శాక్తేయము, జైనము, బౌద్ధము అనేవి ముఖ్యమైనవి, శంకరులు మండన మిశ్రుని యింటికి వచ్చాడు. మండనమిశ్రునికి సన్యాసమంటేనే రోత ఆపైన కర్మకాండలను నిరసించే వారిని చూస్తేనే అరికాలు మంటనెత్తి కెక్కుతుంది. ఆవేశం పొందుతాడు. శంకరునిచూస్తూనే, యీ ముండి యెక్కడనుండి? అన్నాడు కటువుగా. అప్పుడే కణతలదురుతున్నాయి, ఆదిశంకరులు ఆత్మనిగ్రహం సత్త్వగుణం వృద్ధిజేసుకున్నారు సవ్వమెహంతో అన్నారు,

మెడ మీదనుండి.

-)(-)(-

భిక్ష వేస్తారో, భార్యాబిడ్డలను పోషించాల్సివస్తుందని సన్యసించి సోమరిపైనావు? అనికసిరాడు,

కాదు సాధారణ భిక్ష అందరూ వేయగలరు. నీవువాద భిక్ష పెట్టాలి దానికోసమేనీ వాకిట్లోకివచ్చాను వాదములో నేను వోడిపోతే ప్రాయశ్చిత్తం చేయించుకుని కర్మకాండద్వారా గృహస్తునై భార్యను పోషిస్తాను అన్నాడు శాంతంగా,

ఆమాటలు మండన మిశ్రుని రెచ్చగొట్టినై.

లోపలికిరా వాదభిక్ష పెడతా, నువ్వవోడిపోతే నీకు పెళ్ళి చేస్తా నేను వోడిపోతే నీనుతం అంగీకరించి, సన్యసిస్తాను. అన్నాడుద్రేకంతో.

మండనమిశ్రుడు ఓడిపోయాడు, యెందుకని ఒకటే ఆవేశం తాను గెలవాలనే కోరిక పట్టుదలకన్న శంకరుని కేమీతెలియదు వోడిపోతడని నమ్మకం పూర్వమీమాంసా, బ్రహ్మసూత్రాలు యెత్తుకుని వోడిపోయినాడు మిశ్రుడు. అలా ఇంటరెస్టింగ్‌గా వుపన్యాసమిస్తున్నాడు పిలాసఫీప్రొఫెసర్. పరమేశ్వరశాస్త్రి.

ఓశ్రోత లేచి నిలబడ్డాడు,

సంభాషణలో రకాలున్నాయంటారా?

ఉన్నాయి సంవాదము వివాదము పల్లావము: జల్పము అని వున్నాయి,

వివరిస్తారా?

ఆ, ఆ. ఉదాహరణ పూర్వకంగా వివరించగలను.

భారతంలో గోవ్యాఘ్ర సంవాదము అనే ఉపాఖ్యాన మున్నది. విశ్వవిఖ్యాతిపొందిన డివైన్‌సాంగ్, భగవద్గీతలో

అర్జనుడు అడుగుతూ వుంటే కృష్ణుడు చెపుతాడు ధృతరాష్ట్రిడ దుగుతులటే సంజయుడు చెపుతాడు అవిమీకు ఆనందమీయక పోతే, కంటెంపొరరీ సంవాదం దృశ్యం ద్వారా వినండి చూడండి.

నిమిషాల మీద ఆచార్యుడు తెరపెట్టాడు, దానిమీద వర్ణ చిత్రిం కదిలిపోతూ యువతీయువకుల సంవాదంవినవచ్చింది

హీరోహీరోయిన్నీ వెంటేసుకుని జల్సాచేస్తూవుంటాడు.

హీరోయిన్ :- పెళ్లిచేసుకోరూ?

హీరో :- ఇది పెళ్లే. ఇది పెళ్లిగదూ అందరూ చూస్తుండంగా యీావని చేయాలా చిత్రిసిమలోకి పోకపోయినా? అని విరగబడినవ్వాడు.

హీరోయిన్:- శాస్త్రీయంగా పెళ్లాడితే బావుండదూ! పెద్ద లకు చెపితే మంచిదేమో దొంగల్లాగా కలుసుకోటం దొంగ ప్రేమ కదూ?

హీరో ;- పెద్దలు అంటే అర్థమేమో నీకుతెలుసా? నువ్వే మంటున్నావంటే నిన్ను మాఅమ్మకిచ్చి పెళ్లిచేయమంటు న్నావు కోడం[టికం, అత్తగారి ఆరడులూ కావాలని అడుగు తున్నావు ఆతర్వాతమీరిద్దరూ యెట్లాచెపితే అట్లానేను వినాలి ఆడాలి అంటున్నావు నావద్దేశంలో అది పెళ్లిగాదు. శాస్త్రీయంగా బానిసత్వం అంగీకరించటమే ఔతుంది.

హీరోయిన్ :- అశాస్త్రీయమైన యీకలయికవల్ల, అనేక నిం దలూ, అపవాదులూ, నిష్ఠూరాలూ, యిబ్బందులూవెవీవస్తాయి మీఉద్దేశంలో వాటినేమని పిలుస్తారు? సంఘంలో, సమాజంలో

మీరుబాగానే చలామణీ అవుతారేమోగాని నాకొచ్చే పేరును నేను తుడిచివేయలేనేమో ఒకచిత్రం అలా అర్థమొచ్చేట్టు తీశారు. దాని పేరు ఘటశ్రాద్ధ. మగవాడినేమీ అనలేదు. తండ్రి యిచ్చిన తీర్పువల్ల, హీరోయిన్ కూలీ జీవితం: ఒంటరితనం, వెలి, గౌరవేరకోల్పోవటం నెత్తి నెక్కినాయి చాలా సహజంగా తీశారాచిత్రం, ఆ స్త్రీని గురించి కనికరంతో మాట్లాడింది ఒక అంటరాని జీవుడు. అంటున్నది హీయిరోస్.

అందుల్లో హీరోకి గుండెల్లేవు: అని చవ్వాడు హీరో

"మీకున్నాయా:"

"ఉన్నాయి.

'ఋజువువేస్తారా!

"నువ్వు అవకాశమిస్తే పిషన్స్ చూపిస్తే నేను ఋజువు వేస్తా—నువ్వు బెదిరిస్తుంటివి క్షుణ్ణంక అలేవదీస్తుంటివి. నన్ను నమ్ముకో మామేకం శరణంవ్రజ అని పెద్దగా నవ్వుతూ వెళ్ళి పోయాడు.

చాలా బావున్నది అన్నారు సభికులు.

ఆచార్యుడు వేదికమీదికి వచ్చి నిలబడ్డాడు.

వివాదము అనగా పోనాడు ఇంద్రసభలో రంభా ఊర్వశీ నాట్యంచేశారు. యెవరు బాగాచేశారనే వివాదం పుట్టింది అ సభలో ప్రేక్షకుడుగా విక్రమార్కుడున్నాడు. ఆయన నాట్య వేదం చదివాడు ఊర్వశి బాగాచేసిందని ఋజువుచేశాడు. ఇంద్రుడుమెచ్చి ఊర్వశిని విక్రమార్కుని వెంట పంపాడు. అదే విక్రమోర్వశీయము అనేకావ్యంగా ప్రసిద్ధికెక్కింది,

భారతంలో భూమీ, అర్ధరాజ్యం మీకు చెందవు. మీరు పాండుపుత్రులుకారు. అజ్ఞాతవాసంపూర్తికాక ముందే మిమ్మ గుర్తించాము ఒప్పందం ప్రకారం మళ్లా అరణ్యవాసం చేయాలి అంటాడు సుయోధన.

మమ్మల్ని గుర్తించలేదు. ఒప్పందం ప్రకారమే. మా తండ్రి అర్ధరాజ్యం మాకే చెందాలిగనక యిచ్చితీరాలి అంటాడు ధర్మరాజు. ఆ టాపిక్ మీద వివాదం జరిగింది, సుయోధనుని జన్మ వానికి తెలియదు, వాడికి రాజ్యార్హత లేదు వాడి తండ్రి పుట్టు గుడ్డి ఇంద్రియలోపం గలవాడు రాజ్యపాలనకి అనర్హుడు అలా వివాదం పెరిగింది.

ద్రౌపదీదేవిని వందెంకాసినప్పుడు ఆమే వివాదం లేవదీసింది. భూసంబంధమైన వివాదం మృత్యువుతో యుద్ధంతో ముగుస్తుంది, స్త్రీకి సంబంధించిన వివాదం ఆస్త్రీని అవమానించటంతో ముగుస్తుంది. కాని దైవమున్నాడు గదూ, కృష్ణుడు ద్రౌపదీ మానసంరక్షణ చేశాడు.

ఇది గూడా పురాణగాథ అనీ, పాతచింతకాయ అంటారేమో, మీకు ఆనందమిచ్చే నేటి జరుగుతున్న దృశ్యకావ్యం చూడండి. అని తొలగి పోయాడు ఆచార్యుడు.

ప్రేక్షకులు తమ దృష్టి కేంద్రీకరించే లోపలే తెరమీద చిత్రం కదిలి పోతున్నది.

హీరో ;- మీరు అనమనేమాటలు అనక, చెయ్యమనే వంతు చేయకపోతే యేమిటి బాధ? నేను మానెస్ట్‌పెలో అవన్నీ చేసి మీ అమ్మాయిని నిస్సహాయాను చేసి పెట్రోల్ పోసి తగల

పెట్టట మిష్టమేనా మరి మీ అమ్మాయి కట్న మివ్వలేదు. తన మానావతను జీవించలేదు నేనే పోషించాలి. పట్టుకుని గదిలో పెట్టి తాళం వేసుకోక పోయారూ మీదే తప్పు నాతో యెందుకు పోనిచ్చారూ? మీదే తప్పు నేను మర్యాదస్తుడిని రక్షకుడుగా వుంటా వదిలేయను భృతియిస్తా నావేపంతావుదారులే. మీరంతా యేకమై బలవంతపు పెళ్లన్నా జరపలేదు. నావాళ్లు దయగలిగి తీసికెళ్లే వాళ్లే సంఘవిరుద్ధమైన పనికి ప్రోత్సాహమిచ్చారా మెకి నేను మర్యాదస్తుడిని ఆమె బిడ్డకి తండ్రినని ఒప్పుకుంటాను. చాలు అని వివాదం ఆపేయాలని చూస్తున్నాడు.

హీరోయిన్ జుట్టు విరబోసుకుని కాలికలాగా చూసింది.

తండ్రినని అంగీకరించినా అంగీకరించకపోయినా పోయే దేమీలేదు. సర్వం నాశాయిశోభనం అని చదువు, గౌరవం, పేరు. డబ్బు అన్నీ గంగలో కొట్టుకపోయాయి పరిహారంకింద భృతియిచ్చే కన్న వీరందరెదుటా ఛీట్ అండెలయ్యర్ అని ఋజువుచేశావు. నిన్ను బలవంతంగా పెళ్లాడాలా? ఆహా! ఇంకానయం నీమానభంగం చేశాననిదూషించావుగాదు. ఇంకా అందంగా కనబడి యింకా మెప్పుపొందేవాడిని నిండామునిగిన నాకుచతేమిటి? పోయేదేమిటి? నీకేనష్టపోతావు గుర్తుంచుకో. నను అడివిలాంటి సమాజంలోవదిలి నీవు సామ్రాజ్యమంటి ప్రగతి సంపాయించిన దేశానికి గొప్ప వుద్యోగస్తుని హోదాలో వెలగటానికి పోతున్నావు, ఇది అన్యాయం, నేను చాలా ఆశలు పెంచుకున్నాను, పెద్ద చదువు, పెద్ద వుద్యోగం, స్వంత ఆర్జన అన్నీ పగటి కలలే, పేకమేడలే అయాయి, నావద్దనించి ప్రేమ లేఖ రావాలని గొంతెమ్మ కోరిక కోరకు ఫూల్! అని యేడుస్తూ వెళ్ళిపోయింది హీరోయిన్.

అక్కడే బంధువులన్నవారు నిలబడి శక్తిమేరకు పరస్పర దూషణ చేసుకుని చిన్న సైజు యుద్ధంచేసి ఆయాసపడ్డారు. తెరలు మూసుకున్నారు.

ఆచార్యుడు వేదికమీద నిలబడ్డాడు, ఇంకా హర్షధ్వానాలు వినబడుతూనే వున్నాయి, చేతులెత్తి వారించాడు.

మాకు వివాదము అర్థమై ఆనందమిచ్చింది, ఇంక సల్లాపము అంటే జోక్సు విసురుతూ, సుశ్నితమైన హాస్యం వాడుతూ, ఒకరికొకరు ఆహ్లాదం కలిగేటు మాటలూ, విసుర్లూ దొర్లిస్తారు, పెళ్ళిళ్ళల్లో వరసపాటలు పాడుతూ స్త్రీలు నవ్వుతూ విశేషంపుగా విసుర్లు విసురుతారు, కొన్ని మోటుగా గూడా వుంటాయి, సతీపతులు, వదినా మరదళ్ళు, అత్తాకోడళ్ళు, వియ్యపురాళ్ళు, బావమరుదులు, మహిళలు విసుర్లు విసురుకుంటారు, కవులూ, పండితులూ కూడానూ, కొత్త అల్లుడి మీదా, కొత్తకోడలి మీదా చాలా కథలున్నాయి, చిన్నవి చెప్తా, కోడలు చిన్నపిల్ల, అత్తవారింటికొచ్చింది, ఆనాడు కాఫీలు టిఫిన్లు లేరగరు, అత్త చద్దివణ్ణం పెట్టింది. కోడలు తినక చూస్తూ కూచున్నది, వాళ్ళమ్మ యేమివేసి పెట్టేదోనని అత్త ముద్దుగా అడిగింది.

యేం తావాలమ్మా కూచున్నావేం తినవు.

అమ్మ పెట్టే రెండూ కావాలి అన్నది కోడలు.

యెన్నివేసినా అన్నంమీద చెయ్యి వెయ్యలేదు కోడలు పౌరుషం విసిగి అత్త కోడలి వీపుమీద రెండు వడ్డించింది.

చాలు అత్తా రెండే అని కోడలు గబగబా అన్నం తిన్నది.

పెళ్ళాం పుట్టింటికి కాన్పుకెళ్తే చూచి పోదామని అల్లుడు వచ్చాడు, బావమరిది అన్నాడు. బావా! సోది చెప్పి అవ్వా యన్నదీ, యీ మాటు నీకు పండంటి కొడుకు పుడతాడట, ఈ మాటు అంటే, ఇంతకు ముందు పుట్టినవారు గడుగ్గాయిలన్న మాట.

మేనమామల పోలికోయ్, హనుమంతూ! యెక్కడికి పోతాయి పోలికలు.

ఇద్దరు బ్రాహ్మలు ఒకే శాఖ, ఒకడు మహాకవీ, రెండో వాడు పెద్ద వుద్యోగి, వుద్యోగి కదా అని భోజనానికి పిలిచాడు కవి, భోజనం చేస్తూ వుద్యోగి అడిగాడు

అవధానిగారూ? మీరున్నది తాటాకులిల్లా పెంకుటిల్లా? మారు వడ్డిస్తున్న కవి జవాబిచ్చాడు.

పూరిల్లు.

అలాగే ఆశ్రయమిచ్చిన రాజూ, ఆశ్రితుడైన కవీ గూడా సల్లాపాలాడుకుంటారు అది సల్లాపమే కోపం రాదు, రామకృష్ణుడూ రాయలూ చాలామందికి తెలుసు, రాజే ఓడి పోయేవాడు, కాని మనసులో కచ్చ పెంచుకోడు, సరసుడు.

కవి చాలా లావూ పొడుగూ, వంటిమీద అంగవస్త్రం లేదు. జంధ్యమున్నది, నించుని చూస్తున్న రాజావారన్నారు.

కవి వృషభులు యెక్కడికో వెళ్తున్నారే? అని చమత్క రించాడు.

కవి నొచ్చుకోలేదు. వెంటనే అంటించాడు.

కవులపాలిటి కామధేనువైన తమ దగ్గరకే.

పాతకాలంలో సంతనాడు గూడా సల్లాపాలు జరిగేవి.

అందంగా వున్న కత్తెర దండ, మల్లె దండ చూసి అడిగాడు సరసుడు, దండ అమ్ముతావా? యెంతివ్వాలి?

అమ్మే అమ్మాయి దండ కావాలా అని కొట్టటానికి వచ్చింది, అడిగినవాడు నవ్వుతూ పారిపోయాడు, దండ అంటే చేతి దండ అని అర్థం తీసింది అమ్మాయి.

లక్ష్మి పార్వతీ సల్లాపాలాడుకునేవారు.

పశుపతి యెం(క్కడి) కేగినాడు పడతి అతని జాడలేదు.

లేడిని తేవటానికి వెళ్ళాడు లక్ష్మి.

వదిన మరదల్ని కవ్విస్తుంది. చింకితల చిక్కు తీసి సంపంగి నూనె రాచి. పేడతట్ట యాడ పెడితివే వదినా చింతకాయల తట్టెక్కడే?

మొగుడికి అన్నం బెట్టి పెళ్ళాం అటూయిటూ తిరుగుతూ తన కాలివేళ్ళ మట్టెల తళతళలు చూడమని పాట.

కంచం మార్చి మట్టెలు కొన్నది కానడు కామోసే.

పెళ్ళిలో విందులో పంచదార చేవలూ, పంచదార రొయ్యలూ వడ్డించి తినమని గేలిచేస్తూ వియ్యపురాలిసేడిపిస్తారు

వియ్యపురాలా! ఓ వయ్యారిలో నీవయ్యారమిక చాలునే

కయ్యాలమారి ఓ గయ్యాళి గంపా, నీ కయ్యాములిక చాలునే.

వట్టూబనారసు చీరలు తెస్తీమి వలతిదో నీకోనమూ
చుట్టూ చెంగావీయూ చీరలు తెమ్మని జట్టీలు పెట్టేదవే
కాసులపేరులు కావాలని స్తిమి కలికిరో నీకోసమూ
పూసల పేరులు భేషైనవిమ్మని వేషాలు వేసేదవే
వాసన నూనెయూ దంతపు దువ్వెన్న వారందముగ బంపిరే
వేషాలమారీ వేరుశనగ నూనె, వేవేగ తెమ్మంటివీ

పెళ్ళి అనగానే సంబరపడేదందుకే, సరసానికేమైనా అనచ్చు పెళ్ళిలో, విసుగెత్తిందేమో, చిత్రం చూడండి పోతుంది.
భర్త :- చేసుకోలేవని పనిమనిషిని పెడ్తే, దానితో సఖ్యంగా వుండి పని చేయించుకోవేం, నీకు అడ్మినిస్ట్రేషన్ రాదు.

దాన్ని మీరు చాటుగా ముద్దుచేస్తూ, దాన్ని అమ్మా బంగారు బొమ్మా అని పిలుస్తూ అడిగినవివ్వటమే గాక, నా జాకెట్లూ చీరలూ గూడా, నా అల్మరలోవి తీసిస్తుంటే, అది నా సవితి ననుకుని, తనే అధికురాల్నని అంటున్నది, నేను పని మనిషిని కాను అని మీదికొచ్చి అరిచి గుడ్లురుమి చెప్పింది.

పనిమనిషి నాంచారమ్మ చంకలో బిడ్డతో, కూడా మరొక కొడుకుతో వచ్చింది, యేమిటీ నామీన బాబుతో కొండేలు చెబుతున్నావు, చూడు బాబూ, నా పిల్లలిద్దర్ని వీని కొడుకు కొట్టాడు కర్రతో, అదీ కొట్టింది, సూడయ్య రగతం వచ్చింది.

వాళ్ళను కొట్టమని నేర్పుతున్నావెందుకూ? ఇప్పటినించే నీ కొడుక్కి దుండగాలు నేర్పుతున్నావా?

నాంచారమ్మ నన్నడిగింది, బాబు రోజు మేడమీదికి

రమ్మని పిలుస్తున్నాడు. నీకు నెలలు నిండాయి, యెల్లేదా? మర్లా యేమన్నా తగూ పెట్టుకుంటావా? నలుగురితో చెప్తావా? మీ యెదటి నాంచారమ్మకి నా అనుమతి యిచ్చానండీ. రాత్రికి ఆమె మేడెక్కుతుంది. ఆమె మాటలు నమ్మితే నావీ నమ్మాలి. ఆమె మొగుడికి విడాకులిచ్చిందట. ఆమెకు మాయమనువాడే హక్కున్నదట, వారి కులపెద్దలు అనుమతిస్తారుట.

నాంచారమ్మ కోపంగా చూసి వెళ్ళిపోయింది.

డ్రైవర్ నాగరాజు వచ్చాడు.

డ్రైవర్ అప్పు అడిగితే యిస్తే సరిపోలా? అన్నీ నేనే చూసుకోవాలా? అన్నాడు భర్త.

అక్కర్లేదు సార్, యాభై నోటిస్తే వర్పు యివ్వమన్నాడు. వర్పు యిస్తే, యిది ఖాళీగున్నది, డబ్బుంచి యివ్వాలి.

దొర కాంప్ వెళ్ళినప్పుడు వర్పు నాకే యిచ్చేస్తాడు అని పురిమాడు, మీరూ నాతో అలాగే అన్నారు, ఇందులో తభావ తెక్కడున్నదీ, అప్పుడు మీరు డబ్బున్న వర్పు యిచ్చుకోండి.

డ్రైవర్ నవ్వుతూ తలొంచుకు వెళ్ళిపోయాడు, భర్త అక్కడే నిలబడి వున్నాడు.

వూరగాయలు పెట్టేప్పుడు పాళ్ళు నేనే చెపుతానని నువు టామ్‌టామ్ వేయటమెందుకూ? దానివల్ల లాభమేమిటీ? అని నిగ్గదీశాడు.

లాభమెందుకు లేదు, మీరు మాఆఫీసరు భార్య కడుపుతో వున్నది, ఆవకాయ తినాలని వున్నదట, పెట్టుకోటం రాదుట, ప్రియ వచ్చాళ్ళు బాగాలేవట, ఆమెకు వెల్లుల్లి పడదుట, నువ్వు

పెట్టిన వూరగాయ కొంచెం సీసాలో పెట్టి పంపు అన్నారు, మరొక ఆఫీసరు హాస్పటల్ నించి విడుదలై వచ్చాడుట, నాలిక చవిచచ్చింది, నిమ్మకాయ వూరగాయ వున్నదా? మీ ఆవిడ పెడుతుందా? అని అడిగాడుట, నన్ను పంపమంటే పంపాను, వాళ్ళు వచ్చి థాంక్సు చెప్పి, మీకు గోల్డ్ మెడల్ యివ్వచ్చు, ఊరగాయలంత బావున్నాయి. పుల్లపుల్లగా ఖారం ఖారంగా, వూరగాయలో దోసెముంచి తిన్నాను, పాళ్ళు చెప్పండి మేమూ పెట్టుకుంటాము అన్నారు, ఆఫీసరుగారే పాళ్ళు చెప్తారండీ, దగ్గరుండి పెట్టిస్తారు, వాళ్ళమ్మగారు చెప్పారుట, ఆయనకే యివ్వండి ఆ గోల్డ్ మెడల్ అన్నాను, మీరే తీసుకోవచ్చే ఆ పతకం అన్నది.

భర్తకి అందులోని సరసం తెలుసు, నవ్వి మళ్ళా అన్నాడు.

మా వాళ్ళకు డబ్బిస్తే చాలా? వచ్చినప్పుడల్లా వస్తు సముదాయం కొనిబెట్టాలా?

మా వాళ్ళకు చబ్బిస్తే చాలు, మీకు పక్షపాతమెందుకూ? మీవాళ్ళకు మీరు డబ్బూ వస్తువులూ యిచ్చుకోటమే గాక, పెళ్ళిళ్ళు కుదిర్చి కట్నంలో సాయపడి సారె గూడా కొనిచ్చారు అంటుండగా భర్త వెళ్ళిపోయాడు.

మళ్ళా ఉపన్యాసకుడు వేదికమీద కనబడినా ప్రేక్షకులింకా నవ్వులు ఒలకబోస్తున్నారు.

ఇటువంటివి మీ నిజ జీవితాలలో మీరు అనుభవించి వున్నవే, అద్దంలో బొమ్మ చూస్తే అందంగా కనబడుతుంది.

అలాగా చిత్రం చూస్తుంటే నవ్వు వస్తుంది, ఇంక జల్పమంటే వూకదంపు అనచ్చు, ఇద్దరు వాదానికి దిగితే యెవరూ వోడరు, తాను గెలవడు యెదుటివాడిని వోడించలేడు, సారముఃలేని వాదన ఇద్దరు మిత్రులున్నారు, వారు విడిపోరు,

మీ ఇంట్లో అడామగా అంతా తాగుతారటగా, అటువంటి నింద యెలా వచ్చింది?

మిత్రుడు వీ యింట్లో అంతా ఫ్రీ, లా ఫ్రీ సెక్స్ వెలి గిస్తారటగా, డైకోర్సు పొంది గూడా భార్యకోసం వస్తాడుట అల్లుడుగారు. వస్తే వస్తాడు లా ప్రకారం నన్నేమీ చేయలేడు అంటుందిట భార్య, అలాంటి వాదు యెందుకు పుట్టింది? వేరే యిద్దరు గాఢమిత్రులు.

ఒకరు :- చూశావా మిత్రమా! చీమలు పెట్టిన పుట్టలు పాములకిరవైన యట్లు అనేవాడివి, చివరకు దొరలకగునో, దొంగలకగునో అనేవాడివి, డబ్బు దాంద్యు త్యజించాలి అని వాదించేవాడివి, నేను దాచాను గనకనే నిన్ను కటకటాల వెనక నించి బైటికి తేగలిగాను, నా దగ్గర సమయానికి లేదనుకో, నువ్విక్కడే తుప్పుపట్టి పోయేవాడివి అన్నాడు.

మిత్రుడు :- వెర్రివాడా, నువ్వు నే చెప్పినది అచరణలో పెట్టావు, నువ్వు డబ్బు త్యజించక దాచావనుకో, నీతో వాదించేందుకు నేనుండేవాడిని గాను, నవ్వూ తుప్పుపట్టి పోయే వాడివి అన్నాడు, చిన్న చిత్రం చూసి అనందించండి

వయసుమళ్ళిన భార్యాభర్తలు తీరిగ్గా కూచుని వాదులాటకి దిగారు.

భర్త :- మా నాన్న ఒప్పందం ప్రకారం ముందే కట్నమంతా మా నాన్న మొహాన విసిరేసివుంటే నీ పెళ్ళి ఆగిపోయేది గాదు, నీకా గౌరవం దక్కలేదు గనక, మా అమ్మ రావద్దన్నది ఆ వేడుక సవ్యంగా జరిగిపోయి వుంటే ఆమే వచ్చి తీసుకెళ్ళేదే, నీకు నిందలూ, నిష్ఠూరాలూ, అవమానాలూ చాకిరీ తప్పేవి, అందరూ ఆదుకునేవారు.

భార్య :- మా నాన్నకు బ్లడ్‌క్లాట్ రాకుండా వుంటే, పెళ్ళివేడుక జరిగాకే పోయేవాడు, సవ్యంగానే జరిపేవాడు, ఆయనలా అతాత్తుగా డివికేగలబట్టే, నన్ను తెచ్చుకున్నాననే కీర్తి దక్కింది మీకు, మీరు సాహసించి నన్ను త్యజిస్తే సరిపోయేది, పని మనిషిగా, వంటమనిషిగా నన్నా పనికిరాకపోతుందా అని సంఘాన్నెదిరించి తెచ్చుకున్నారు, కొంచెం డబ్బుకే విశ్వాసంగా వుంటుందని గ్రహించి కొంచెమే వదలుతున్నారు, తక్కిన స్త్రీలకు సంతాన ప్రాప్తి లేదేమో, అది మీకు అవమానంగా తోచివుండచ్చు, వాళ్ళేమో తెంచుకు పారిపోయారు, మరీ మంచిది డబ్బు యిబ్బందులు లేవు అనుకున్నారు, గొప్ప ఆఫీసరైనారా కుటుంబీకుడు గాదని గేలి చేస్తారని దగ్గర పెట్టుకుని పిల్లల్ని చదివిస్తున్నారు, నన్ను అణిచిపెట్టి అంచాలు పట్టితే నేలాక్కుంటానని. యిచ్చిందే సరిపెట్టుకోవాలని పట్టుదలగా వున్నారు. నాకూ అన్నీ జరిగి, గౌరవం లభించి వుంటే నేనూ యెవరికీ వెరవక్కర్లేకపోయేది అని నవ్వింది.

అపారంగా సంపాయించి నీ చేతులో పోస్తూ, అధికారమిచ్చి వుంటే, అందరు స్త్రీలల్లేనే నువ్వూ నా నెత్తినెక్కి నన్ను ఆడించేదానివి అని పెద్దగా నవ్వాడు భర్త.